

# అన్ని రంగాల్లో అభివృద్ధి

- కలెక్టర్ విజయరామరాజు
- ఘనంగా గణతంత్ర దినోత్సవం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన
- విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన అధికారులకు ప్రశంసాపత్రాలు

కడప, జనవరి 26(ఆంధ్రజ్యోతి): జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నామని కలెక్టర్ విజయరామరాజు అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు ఇళ్ల వద్దకే ప్రభుత్వం అందిస్తోందన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించారు. కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రతిభ చూపిన 485 మందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమ పథకాలతో పాటు సాగునీరు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు.

ఈ ఏడాది ఇప్పటి వరకు 633 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 466 మి.మీ మాత్రమే నమోదైందన్నారు. కేసీ కెనాల్‌లో భాగమైన ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట పరిధిలో 11వేల ఎకరాలకు మైలవరం నుంచి సాగునీటిని ఇచ్చి పంటలు కాపాడామన్నారు. అలాగే చాపాడు కెనాల్ కింద 2వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చామన్నారు.. పులివెందుల నియోజకవర్గంలో పంట కాలువల ద్వారా అదనంగా 75వేల ఎకరాల ఆయకట్టు అభివృద్ధి జరిగిందన్నారు.

వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ ద్వారా 2,05,600 మంది రైతులకు రూ.184.87 కోట్లు ఇచ్చామన్నారు. వైఎస్సార్ ఉచిత పంటల బీమా ద్వారా 2019 నుంచి 2022 వరకు రూ.270 కోట్ల పెట్టుబడి సాయం అందించామన్నారు. జిల్లాలో 432 రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు, పురుగు మందులు సబ్సిడీ విత్తనాలు అందించడం జరిగింది. ఈ ఆర్థికసంవత్సరంలో రూ.9,565 కోట్ల పంట రుణాలకు గాను ఇప్పటివరకు రూ. 4,823 కోట్లు పంపిణీ చేశామన్నారు. జిల్లాలో 57,652.57 హెక్టార్లలో 25వే ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగులో ఉన్నాయి. 14.89 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. ఈ ఏడాది ఇప్పటి వరకు 3,065 ఎకరాల్లో బిందు, తుంపర సేద్యం పరికరాలు సరఫరా చేశామన్నారు. వైఎస్సార్ జలకళ ద్వారా ఇప్పటి వరకు 751 బోర్లు వేశామన్నారు.

వైఎస్సార్ చేయూత ద్వారా 91,191 మంది మహిళలకు మూడు విడతల్లో రూ.477.87 కోట్లు, వైఎస్సార్ ఆసరా ద్వారా 21,055 స్వయం సంఘాలకు రూ.689.01 కోట్లు, సున్నావడ్డి పథకం ద్వారా రూ.182.52 కోట్లు పంపిణీ చేశామన్నారు. పులివెందుల, ఖాజీపేట, బద్వేలు, గోపవరం మండలాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళా మార్ట్‌లు ఏర్పాటు చేశామన్నారు.

నవరత్నాల ద్వారా 434 లే అవుట్లలో లక్షా 128 గృహ నిర్మాణాలు చేపట్టగా ఇప్పటి వరకు 39,042 ఇళ్లు పూర్తయ్యాయన్నారు.

వైఎస్సార్ సంపూర్ణపోషణ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో 79,550 మంది గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించామన్నారు. జగనన్న అమ్మఒడి ద్వారా 3,18,550 మందికి రూ.270.80 కోట్లు ఇచ్చామని, నాడు నేడు ద్వారా పాఠశాలలకు సౌకర్యాలు కల్పించామని తెలిపారు. విద్యాకానుక, విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా విద్యార్థులకు చేయూత అందించామన్నారు. ఫ్యామిలీ డాక్టరు కాన్సెప్ట్ ద్వారా జిల్లాలో 94,955 మంది గర్భవతులు, 30,761 మంది బాలింతలకు, 10,81,689 మంది రోగులకు ఇంటి వద్దనే వైద్యసేవలు అందజేశామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా 3257 రకాల జబ్బులకు ఉచిత చికిత్స జరిగిందన్నారు. కడపలో క్యాన్సర్ ఆసుపత్రి, మానసిక చికిత్స ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉన్నాయన్నారు.

జిల్లాలో రూ.15వేల కోట్ల పెట్టుబడితో 24 భారీ పరిశ్రమలు స్థాపించి 12,318 మందికి ఉపాధి కల్పించామన్నారు. 15609 సూక్ష్మ,మధ్య తరహా పరిశ్రమల ద్వారా 81,240 మందికి ఉపాధి కల్పించామన్నారు. కడపలో రూ.125.80 కోట్లతో మూడురోడ్ల విస్తరణ శరవేగంగా జరుగుతోందన్నారు. ప్రొద్దుటూరు నుంచి ఆర్‌టీపీపీ రహదారిలో పెన్నానదిపై బ్రిడ్జి నిర్మాణంలో ఉందన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా రూ.170 కోట్లతో చేపట్టిన 2521 పనులకుగాను 999పనులు పూర్తయ్యాయన్నారు.

జగనన్న కాలనీల్లో శాశ్వత నీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ కోసం అమృత్ 2.0 స్కీం ద్వారా రూ.105.40 కోట్లతో పనులు మంజూరయ్యాయన్నారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో రూ.573.43 కోట్లు, బద్వేలులో రూ.133 కోట్లతో, కమలాపురంలో రూ.93 కోట్లతో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పులివెందులలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, జేసీ గణేశ్‌కుమార్,



మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌చంద్, ఏఎస్పీ తుషార్ డూడి, అసిస్టెంటు కలెక్టరు మౌర్య భరద్వాజ్, డీఎఫ్‌వో సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అబ్బురపరిచిన సాంస్కృతిక కార్యక్రమాలు

కడప (క్రైం), జనవరి 26: గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బురపరిచాయి. ముందుగా కలెక్టర్ వి.విజయరామరాజు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌తో కలసి పోలీసులు నిర్వహించిన కవాతును తిలకించడంతో గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అందరినీ అబ్బురపరిచాయి. ప్రభుత్వ శాఖలు నిర్వహించిన శకటాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అధికారులు పరిశీలించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను కలెక్టరు సన్మానించారు. జిల్లా వ్యాప్తంగా 485 మందికి ప్రశంసాపత్రాలు కలెక్టరు చేతుల మీదుగా అధికారులకు అందించారు. పోలీసు ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో నేర పరిశోధనల్లో శిక్షణ పొందుతున్న ఆరు డాగ్ స్క్వాడ్‌లతో విన్యాసాలు చేయించారు. వీటితో పాటు గుర్రాలతో కూడా స్వారీ చేయడం అందరినీ ఆకట్టుకుంది. అగ్నిమాపక సిబ్బంది చేసిన పలు విన్యాసాలు ఆకట్టుకున్నాయి.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ, తదితరులు

















గణతంత్ర దినోత్సవ వేడుకలో విద్యార్థినుల నృత్యం





కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న ఏఎస్పీ తుషార్ డూడి, జడ్పీ సీఈవో సుధాకర్‌రెడ్డి





# నిజాయితీతో పనిచేస్తే గుర్తింపు

- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో

జిల్లా ప్రధాన జడ్జి శ్రీదేవి



కడప (రూరల్) జనవరి 26: న్యాయస్థానంలో పనిచేసే ప్రతి ఒక్కరు రాజ్యాంగ పీఠిక, నిర్వచనాలకు అనుగుణంగా మనస్ఫూర్తిగా, నిజాయితీతో పనిచేసి మంచి గౌరవాన్ని, గుర్తింపును పొందాలని జిల్లా ప్రధాన జడ్జి జి.శ్రీదేవి ఆకాంక్షించారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ మసులు కోవాలన్నారు. జిల్లా కోర్టులో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన జడ్జి శ్రీదేవితో పాటు పలువురు జడ్జిలు అమరవీరుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పలు క్రీడాపోటీలలో గెలుపొందిన విజేతలకు జడ్జి జ్ఞాపికలు, బహుమతులు ప్రదానం చేశారు. అలాగే. జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయవాదుల సంఘం భవనంలో అధ్యక్షుడు జీవీ రాఘవరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# మున్సిపల్ కమిషనర్ల బదిలీ

కడప (ఎడ్యుకేషన్), జనవరి 26: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కమిషనర్లను, అదనపు కమిషనర్లను బదిలీ చేసింది. ఒకే చోట మూడేళ్ల పనిచేసినవారితో పాటు జూన్ 30 నాటికి మూడేళ్ల పూర్తయ్యే వారిని సొంతజిల్లాలకు కాకుండా ఇతర జిల్లాలకు ట్రాన్స్‌ఫర్ చేసింది. ఈ నేపథ్యంలో కడప మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్‌గా బి.నాగజ్యోతి నియమితులయ్యారు. ఇప్పటివరకు విధులు నిర్వహిస్తున్న ఎన్‌వీ రమణారెడ్డి పలమనేరు మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. విజయవాడ మున్సిపాలిటీ జోనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న క్రిష్ణయ్య బద్వేలు కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఇక్కడ కమిషనర్ కేవీ క్రిష్ణారెడ్డి కందుకూరు కమిషనర్‌గా బదిలీ అయ్యారు. అలాగే పులివెందుల మున్సిపల్ కమిషనర్‌గా జి.రమణారెడ్డి నియమితులయ్యారు. గిద్దలూరు కమిషనర్‌గా పనిచేస్తున్న వై.రామక్రిష్ణయ్యను ఎర్రగుంట్ల నగర పంచాయతీ కమిషనర్‌గా బదిలీ చేశారు.

# పోలీసు అధికారులకు సేవా పతకాలు



కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పతకం అందుకుంటున్న ఏఎస్ఐ రామచంద్రరాజు, ఏఎస్ఐ సుబ్బన్న, హెడ్‌కానిస్టేబుళ్లు సురేశ్‌బాబు, శ్రీనివాసులు, ఓబులేసు

కడప (క్రైం), జనవరి 26: జిల్లాలో పోలీసు శాఖలో విశిష్ట సేవలందించిన పోలీసు అధికారులు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం సేవా పతకాలను ప్రకటించింది. వీటిని శుక్రవారం స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో కలెక్టరు విజయరామరాజు, ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ అందజేశారు. డీసీఆర్‌బీ (కడప) ఏఎస్ఐ ఎస్.రామచంద్రరాజు ఉత్తమ సేవాపతకం అందుకున్నారు. ప్రొద్దుటూరు ఏఎస్ఐ ఎస్.సుబ్బన్న, కడప ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం.సురేశ్‌బాబు, కడప వన్‌టౌన్ పీఎస్ హెడ్ కానిస్టేబుల్ వై.శ్రీనివాసులు, ముద్దనూరు హెడ్ కానిస్టేబుల్ పి.ఓబులేసు సేవా పతకాలు అందుకున్నారు. వీరిని కలెక్టర్, ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# దేశ ప్రగతి స్ఫూర్తితో పురోగమిద్దాం

- ఘనంగా రిపబ్లిక్ డే
- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

కడప (ఎడ్యుకేషన్), జనవరి 26 : దేశ ప్రగతి స్ఫూర్తితో పురోగమిద్దామని వైస్ చాన్సలర్ ప్రొఫెసరు చింతా సుధాకర్ ఆకాంక్షించారు. శుక్రవారం వైవీయూ పరేడ్ గ్రౌండ్‌లో 75వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్ ప్రిన్సిపాల్ ఎగురవేసి సెల్యూట్ చేశారు. అనంతరం వైస్ చాన్సలర్ మా ట్లాడుతూ స్వేచ్ఛ, ఐక్యత, బహుళత్వం, ఆత్మగౌరవం, సార్వభౌమాధికారానికి ప్రతీకగా నిలిచే త్రివర్ణ జాతీయ జెండాను ఎగురవేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ శాఖ సంచాలకులు కె.రామసుబ్బారెడ్డి, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వాసు ఆధ్వర్యంలో...**
కడప నగరం రెండో గాంధీ విగ్రహం వద్ద టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్.మాధవీరెడ్డిలు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూలో...**
కడప నగరం డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైస్‌చాన్సలర్ ఆంజనేయప్రసాద్, రిజిస్ట్రార్ వీసీ సురేంద్రనాథరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**కడప నగరం ప్రభుత్వ కార్యాలయాల్లో...**
కడప(రూరల్) జనవరి 26 : కడప నగరంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ)లో సీఈఓ రాజేంద్రకుమార్, గ్రామీ ణ నీటిపారుదల, పారిశుధ్య శాఖ కార్యాలయంలో ఎస్ఈ వీరన్న, పం చాయతీరాజ్ కార్యాలయంలో ఎస్ఈ శ్రీనివాసులరెడ్డి, జిల్లా పం చాయతీ కార్యాలయంలో డీపీఓ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం జిల్లా అధికారి నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో జిల్లా అధికారి శారదమ్మ, అలాగే ఉద్యాన శాఖ, మత్స్యశాఖ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

**సీపీఐ కార్యాలయంలో...**
కడప (సెవెన్‌రోడ్స్), జనవరి 26 : స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర జెండాను ఎగురవేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, సీపీఐ నగర కార్యదర్శి కేసీ బాదుల్లా, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, మనోహర్‌రెడ్డి, మునెయ్య పాల్గొన్నారు.

**రిమ్స్‌లో...** కడప నగర పరిధిలోని ప్రభుత్వ వైద్య కళాశాల రిమ్స్‌లో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బోధన బోధనేతర సిబ్బంది, వైద్యులు, వైద్య విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

**ఎల్ఐసీ కార్యాలయంలో...**
రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ చిత్రకారుడు ఆనంద రాజును ఎల్ఐసీ ఎస్డీఎం గిరిధర్, 108 సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా పతాకావిష్కరణ చేశారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...**
కడప(కలెక్టరేట్), జనవరి 26: జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలను పార్టీ నగర అధ్యక్షుడు విష్ణుప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి జకరయ్య పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. నాయకులు వెంకటరమణారెడ్డి, ప్రసాద్ గౌడ్, శ్రీనివాసులు, కుళ్లాయప్ప, మహమ్మద్ అలీ ఖాన్, నరసింహులు, లావణ్య, సంతోషమ్మ పాల్గొన్నారు.

**చెన్నూరులో...**మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దారు అలీఖాన్, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, డాక్టర్ సతీష్, చెన్నారెడ్డి తమ కార్యాలయాల్లో జెండా వందనం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జీఎన్ భాస్కరరెడ్డి, సర్పంచ్‌లు తుంగా చంద్రయాదవ్, సుదర్శన్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఎంపీటీసీ రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వల్లూరులో...**ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దారు శంకరయ్య, ఎంపీడీఓ జయశ్రీ, అలగే పోలీసుస్టేషన్, వెలుగు, పోస్టాఫీసు కార్యాలయాల్లో జాతీయ జెండాకు వందనం సమర్పించారు.

**చక్రాయపేటలో...** గండి క్షేత్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గండి చైర్మన్ కృష్ణతేజతో కలిసి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**వేంపల్లెలో...**అన్ని కార్యాలయాల్లో, పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎంపీడీఓ దివిజ, ఈఓపీఆర్డీ మల్లికార్జునరెడ్డి, ఎంపీటీసీలు, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ చాంద్‌బాష జాతీయ జెండా ఎగురవేశారు. వ్యాసరచన పోటీల్లో విద్యార్థులకు బహుమతులు అందించారు. కాంగ్రెస్ నేత తులసిరెడ్డి ఇంటి వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో జెండా వందనం చేశారు. ఉషాకిరణ్ హైస్కూల్లో కరస్పాండెంట్ రమణారెడ్డి, చైతన్య హైస్కూల్లో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డిలు జెండాను ఎగురవేశారు.

**పులివెందులలో...**పులివెందుల పట్టణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు వాడవాడలా శుక్రవారం ఘనంగా జరిగాయి. పులివెందుల కోర్టు ఆవరణంలో జడ్జి స్రవంతి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం గావించారు. టీడీపీ కార్యాలయంలో పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం గావించారు. జేఎన్టీయూ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి, ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్ జాతీయ ప తాకాన్ని ఎగురవేశారు. డీఎస్పీ వినోద్‌కుమార్, ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.


కేంద్ర కారాగారంలో జెండా వందనం చేస్తున్న సిబ్బంది


కడప: గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వాసు, మాధవీరెడ్డి


చెన్నూరు: జాతీయ పతాకానికి వందనం చేస్తున్న తహసీల్దారు అలీఖాన్


జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న వైస్ చాన్సలర్, రిజిస్ట్రారు, ప్రిన్సిపాల్

## ప్రైవేటు విద్యాసంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలు

**సాయిబాబా విద్యాసంస్థల్లో**
కడప నగరం సాయిబాబా విద్యా సంస్థల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల వైస్ చైర్మన్ సాయి సుధీర్‌కుమార్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రా జ్యాంగం 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిందని, నాటి నుంచి అదే తేదీని రిపబ్లిక్‌డేగా వేడుకలు జరుపుకుంటు న్నామన్నారు. అనంతరం 46వ డివిజను కార్పొరేటరు ఎం.వి శ్రీదేవి మాట్లాడారు.

**గురుకుల్ విద్యాపీఠ్‌లో...**
కడప నగరం గురుకుల్ విద్యాపీఠ్ స్కూలులో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను విద్యా సంస్థల చైర్మన్ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవీఆర్ సీఈవో వివేకానంద, డైరెక్టర్లు ఎ.వీరకుమారి, డి.పల్లవి, ప్రిన్సిపాల్ ఎన్.వలనిచంద్ర, వైస్ ప్రిన్సిపల్ నరసింహులు, క్యాంపస్ ఇన్‌చార్జ్ కె.స్వరూప్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

**శాంతినికేతన్ పాఠశాలలో...**
కడప నగరం శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి, పాఠశాల వ్యవస్థాపకుడు ఇలియాస్‌రెడ్డి, డైరెక్టరు తిలోమినా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.

**నాగార్జున హైస్కూలులో...**
కడప నగరం నాగార్జున హైస్కూలులో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్రిష్టారెడ్డి జాతీయ పతాకం ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మిసెస్ శిరీష, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**కేఎస్ఆర్ఎం కళాశాలలో...**
సీకేదిన్నె, జనవరి 26: కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. 75వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా కళాశాల స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ ద్వారా కవాతు చేసి జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. కళాశాలకు చెందిన మెకానికల్ విభాగం సహ ఆచార్యులు సురేష్ బాబుకు ఉత్తమ రాష్ట్రీయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా అవార్డు పొందారని, అదే విధంగా ఉత్తమ ఎన్ఎస్ఎస్ వలంటీర్‌గా బీటెక్ ఏఐఅండ్ఎంఎల్ థర్డ్ ఇయర్ విద్యార్థి సంతోష్ ఎంపిక కావడంపట్ల వారికి కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు. అదే విధంగా గత విద్యా సంవత్సరంలో జరిగిన వివిధ ఈవెంట్లలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరచిన 15 మంది విద్యార్థులకు ప్ర శంసా పత్రాలతో అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్రఓబుళరెడ్డి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హేమలత, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గురుకుల్ విద్యాపీఠ్‌లో చిన్నారులతో పాఠశాల చైర్మన్ వెంకటేశ్వర్లు తదితరులు


నాగార్జున హైస్కూలులో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ప్రధానోపాధ్యాయుడు క్రిష్టారెడ్డి



సాయిబాబా స్కూల్‌లో వందన సమర్పణ చేస్తున్న సాయి సుధీర్‌కుమార్ రెడ్డి, కార్పొరేటరు శ్రీదేవి


కేఎస్ మోడల్ స్కూల్‌లో పతాకావిష్కరణ చేస్తున్న మాజీ మంత్రి అహమ్మదుల్లా



శాంతినికేతన్ పాఠశాలలో బహుమతిని అందిస్తున్న ఇలియాస్‌రెడ్డి


కేఎస్ఆర్ఎంలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎండీ చంద్ర ఓబుళరెడ్డి (నాని)


కలెక్టర్‌చే ప్రశంసాపత్రం అందుకుంటున్న గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, డాక్టర్ సురేఖ




గండి క్షేత్రంలో జాతీయ పతాకావిష్కరణ


వేంపల్లె ఉషాకిరణ్ పాఠశాలలో అలరించిన చిన్నారుల వేషధారణ


రిమ్స్ డిప్యూటీ సూపరింటెండెంట్ చేతులమీదుగా మెమొంటో అందుకుంటున్న సిబ్బంది రాంప్రసాద్, సుబ్రమణ్యం


వల్లూరు: జెండా వందనం చేస్తున్న దృశ్యం...


పెండ్లిమర్రి: తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం


పులివెందుల టీడీపీ కార్యాలయంలో...

## కోతల ప్రభుత్వానికి వాతలు పెట్టండి: పుత్తా

చెన్నూరు, జనవరి 26 : పథకాల్లో ఇష్టానుసారంగా కోతలు పెడుతున్న వైసీపీ పాలనకు ప్రజలే వాతలు పెట్టి పంపాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం చెన్నూరులో బాబుతోనే భవిష్యత్తు గ్యారంటీ నిర్వహించారు.

**80 కుటుంబాలు టీడీపీలో చేరిక**
సీకేదిన్నె, జనవరి 26: టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో 40 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరాయి. శుక్రవారం ఆయన బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని జమాల్‌పల్లెలో నిర్వహించారు.టీడీపీ నాయకులు క్రిష్టారెడ్డి, మోహన్‌బాబు, రెడ్డిబాష, జబివుల్లా, వెంకటసుబ్బయ్య, జబ్బార్ పాల్గొన్నారు.


సీకేదిన్నె: వైసీపీ నుంచి టీడీపీలోకి చేరినవారు



## ఉచిత వైద్యశిబిరం విజయవంతం

కడప (ఎడ్యుకేషన్), జనవరి 26 : కడప నగరం మెడి కేర్ ఆసుపత్రిలో మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనట్లు డాక్టర్ మహబూబ్ అలీ తెలిపారు. ఈ శిబిరానికి దాదాపు 3వేల విలువ గల రక్తపరీక్షలు, గుండెకు సంబంధించిన పరీక్షలు అందిచామన్నారు. 200 మందికి పైగా పాల్గొని పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో సయ్యద్ నూర్, షాహిద్‌పఠాన్, ఆయేషా, గౌతమి, భార్గవి, శిరీషారెడ్డి, వైష్ణవి, సువర్ణతో పాటు మెడికల్ రెప్రజెంటేటివ్‌లు పాల్గొన్నారు.


వైద్యశిబిరంలో డాక్టర్ మహబూబ్ అలీ

## మహనీయుల త్యాగాల సాధన కోసం శ్రమిద్దాం: సింగారెడ్డి

కడప (మారుతీనగర్), జనవరి 26: మహనీయుల త్యాగాల సాధన కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాల్సిన ఆవశ్యకత కలదని కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్ సింగారెడ్డి శ్రీరామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక కార్పొరేషన్ సమీపంలో గల తన కార్యాలయం వద్ద సింగారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో అగ్రదేశాల సరసన మన దేశాన్ని సగర్వంగా నిలిపేందుకు ప్రధాని మోదీ చేస్తున్న కృషి అనితరసాధ్యమన్నారు.


జెండా వందనం చేస్తున్న సింగారెడ్డి

## ఎన్నికలు వస్తే జగన్‌ను ప్రజలే తరిమేస్తారు: హరిప్రసాద్

కడప (ఎడ్యుకేషన్), జనవరి 26 : ఎన్నికలు వస్తే సీఎం జగన్‌ను తాడేపల్లి ప్యాలెస్ నుంచి ప్రజలే తరిమివేస్తారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ తెలిపారు. శుక్రవారం నగరంలోని హరిత వర్స్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో రూ.12 లక్షల కోట్లు అప్పులు చేసి ప్రజలపైన భారం మోపారని తెలిపారు. విద్యాసంస్థలను నిర్వీర్యం చేశారని తెలిపారు.

## 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కడపలో కలెక్టర్ విజయరామరాజు నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న జిల్లా అధికారులు



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఏఆర్ అడిషనల్ ఎస్పీ క్రిష్ణారావు; ప్రతాప్‌రెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసీ; శ్రీనివాసరావు, బెటాలియన్ కమాండెంట్; జీఆర్ మధుసూదన్, ఆర్డీవో, కడప; శ్రీనివాసులు, ఆర్డీవో, జమ్మలమడుగు; వెంకటరమణ, ఆర్డీవో, బద్వేలు; వెంకటేశ్వర్లు, ఆర్డీవో, పులివెందుల; ఎండీ షరీఫ్, కడప డీఎస్పీ; వేణుగోపాల్‌రెడ్డి, ఏడీ ఐఎన్‌పీఆర్; వెంకటేశ్వర్‌రెడ్డి, డీడీ, మైన్స్ అండ్ జియాలజీ; సాయిగ్రేస్, సీఈవో, సెట్ప్; వెంకటరావు, చీఫ్ ప్లానింగ్ ఆఫీసరు; వెంకటసుబ్బారెడ్డి, డీడీ, అడల్ట్ ఎడ్యుకేషన్; శాంతి, డీడీ, ఫిషర్; సనన్నా, డీడీ, గ్రౌండ్ వాటర్; కే.సరస్వతి, డీడీ, సోషల్ వెల్ఫేర్

నాగేశ్వర్‌రావు, అగ్రికల్చర్ ఆఫీసర్; శారదమ్మ జిల్లా పశుసంవర్ధక అధికారి; వి.బ్రహ్మయ్య, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్; సుభాషిణి, జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్; రాఘవరెడ్డి, డీఈవో; సురేష్‌కుమార్, జిల్లా ఎంప్లాయిమెంటు ఆఫీసరు; ధర్మారావు, జిల్లా ఫైర్ ఆఫీసరు; నాగార్జునరెడ్డి, డీఎస్‌ఓ, ప్రొద్దుటూరు; మైఖేల్‌రాజు, హార్టికల్చర్ ఆఫీసరు; అర్జునరావు, సివిల్ సప్లై కార్పొరేషన్ డీఈవో; కె.నాగరాజు, డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్; షేక్ ఇమ్రాన్, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసరు; ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి; శ్రీనివాసరెడ్డి, డీఎస్‌వో; మురళీకృష్ణ సర్వేయర్ అండ్ ల్యాండ్ రికార్డు ఆఫీసరు; మల్లిఖార్జున, టూరిజం ఆఫీసరు; చెన్నకేశవరెడ్డి, ఈఈ, పబ్లిక్ హెల్త్

జయలక్ష్మి ఇండస్ట్రియల్ సెంటరు, జీఎం; దుర్గా ప్రసాద్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజరు; ఆనంద్‌నాయక్, డీఆర్‌డీఏ పీడీ; యధుభూషణ్‌రెడ్డి, డ్వామా పీడీ; ఎం.క్రిష్ణయ్య, హౌసింగ్ పీడీ; వై.సురేష్‌రెడ్డి, పీడీ మెప్మా; శ్రీలక్ష్మి, పీడీ, డబ్ల్యుబీ అండ్ సీడబ్ల్యుడీ; రమణ, విద్యుత్ శాఖ ఎస్ఈ; మల్లిఖార్జునరెడ్డి, ఎస్ఈ, జీఎన్ఎస్ఎస్; శ్రీనివాసులు, ఎస్ఈ, ఇరిగేషన్; శ్రీనివాసరెడ్డి, ఎస్ఈ, పంచాయతీరాజ్; మహేశ్వర్‌రెడ్డి, ఎస్ఈ, ఆర్అండ్‌బీ; వీరన్న, ఎస్ఈ, ఆర్‌డబ్ల్యుఎస్; విజయకుమార్, ఆగ్రోస్ డీఎం; మంజులవాణి, జిల్లా ఆడిట్ ఆఫీసరు; వెంకటేశ్వర్లు, డీడీ, ట్రెజరీస్; క్రిష్ణమూర్తి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్

## 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నమయ్య కలెక్టర్ (ఎఫ్ఏసీ) ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న జిల్లా అధికారులు



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న డీఆర్‌వో సత్యనారాయణ; రామక్రిష్ణారెడ్డి, రాజంపేట ఆర్డీఓ; రంగస్వామి, రాయచోటి ఆర్డీఓ; కృష్ణనాయక్, సీపీఓ; మహబూబ్, జిల్లా ఖజానా శాఖ అధికారి; జనార్దన్‌రెడ్డి, రాజంపేట మున్సిపల్ కమిషనర్; రఘురాం, సివిల్ సప్లయ్ అధికారి; గంగాప్రసాద్, మున్సిపల్ కమిషనర్, రాయచోటి; రవీంద్రబాబు, ఏడీ, హార్టికల్చర్; కొండయ్య, డీఎంఅండ్‌హెచ్ఓ; మునిస్వామి, జిల్లా రిజిస్ట్రార్; పురుషోత్తం, డీపీఆర్ఓ; సహదేవరెడ్డి, ఎస్ఈ, ఆర్అండ్‌బీ; నిర్మలాదేవి, సూపరింటెండెంట్, మెజిస్టీరియల్ సెక్షన్; శ్రావణి, సూపరింటెండెంట్, కోఆర్డినేషన్ సెక్షన్; కృష్ణమోహన్, సూపరింటెండెంట్, ఎస్టేట్ సెక్షన్

సత్యనారాయణ, ఇన్‌చార్జి పీడీ, డీఆర్‌డీఏ; చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఈ, ఏపీఎస్‌పీడీసీఎల్; జాకీర్‌హుస్సేన్, డీడీ, ఎస్సీ కార్పొరేషన్; శివయ్య, హౌసింగ్ పీడీ; కృష్ణమూర్తి, ఇరిగేషన్ ఎస్ఈ; భరత్‌కుమార్‌రెడ్డి, డీపీఆర్‌ఓ; శ్రీనివాసులరెడ్డి, ఇన్‌చార్జ్ ఏడీ, హ్యండ్లూమ్ టెక్స్‌టైల్స్; దివాకర్‌రెడ్డి, ఎస్ఈ, పంచాయతీరాజ్; వెంకటేశ్వర్‌రెడ్డి, ఎల్‌డీఎం; సెక్సీనా, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్; గురుప్రకాశ్‌రావు, డీసీఓ; ప్రసన్నకుమార్, ఎస్ఈ, ఆర్‌డబ్ల్యుఎస్; శ్రీనివాసులు, సివిల్ సప్లయ్ అధికారి; చంద్రనాయక్, జిల్లా వ్యవసాయ అధికారి; మనోహర్‌రాజు, డీఎస్‌డబ్ల్యుఎస్; ఖలందర్, కలెక్టర్ సీసీ; శ్రీలత, డీఐఓ

## టీడీపీలోకి మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి



వీరశివారెడ్డికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చంద్రబాబు నాయుడు

కడప, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కమలాపురం మాజీ శాసనసభ్యులు వీరశివారెడ్డి ఎట్టకేలకు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. 2019 ఎన్నికలకు ముందు వీరశివారెడ్డి టీడీపీలో ఉన్నారు. ఆ ఎన్నికల సమయంలో వైసీపీకి మద్దతు ఇచ్చారు. అయితే ఈయన కొద్దిరోజుల నుంచి వైసీపీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నారు. దాదాపు రెండేళ్లుగా ఈయన టీడీపీలో చేరుతారంటూ ప్రచారం జరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం విజయవాడలో ప్రొద్దుటూరు ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డితో కలిసి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు చంద్రబాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నీవు మాస్ లీడరువు, ఉమ్మడి కడప జిల్లాలో టీడీపీ గెలుపునకు పనిచేయాలని చంద్రబాబు సూచించినట్లు వీరశివారెడ్డి వెల్లడించారు. కడప జిల్లాలో మెజార్టీ సీట్లు గెలుచుకుంటామని చంద్రబాబుకు చెప్పామన్నారు. తన చేరిక వల్ల కమలాపురం, కడప, ప్రొద్దుటూరు నియోజకవర్గాల్లో టీడీపీకి లాభిస్తుందన్నారు. ఎర్రగుంట్లలో తన అనుచరులు ఉండడం వల్ల జమ్మలమడుగులో సైతం టీడీపీకి లాభిస్తుందన్నారు. త్వరలోనే తన అనుచరులందరినీ టీడీపీలో చేర్పిస్తామన్నారు.

## ఎన్‌ఫోర్స్‌మెంటు దాడుల్లో రేషన్ బియ్యం పట్టివేత



చర్చిలో నిల్వ ఉంచిన రేషన్ బియ్యం బస్తాలు

కడప (క్రైం), జనవరి 26 : అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచిన వ్యక్తిని అరెస్టు చేసి, బియ్యం బస్తాలను సీజ్ చేసినట్లు కడప రీజనల్ విజిలెన్స్ అధికారులు తెలిపారు. కడప రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారి మసూంబాషా ఆదేశాల మేరకు సిద్దవటం మండలం కమ్మపాలెం దళితవాడలో శిథిలావస్థలో ఉన్న చర్చిలో కమ్మపాలెంకు చెందిన మినుకు నాగరాజు అనే వ్యక్తి చుట్టుపక్కల గ్రామాల నుంచి రేషన్‌బియ్యం సేకరించి అందులో నిల్వ చేశాడు. సమాచారం తెలుసుకున్న విజిలెన్స్ అధికారులు శుక్రవారం ఆ చర్చిని తనిఖీ చేసి.. అందులో ఉన్న 2268 కేజీలు గల 51 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.92వేలు ఉంటుందన్నారు. ఆ మేరకు బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కడప సీఎస్‌డీటీకి అప్పగించడం జరిగిందన్నారు. నిందితుడిని సిద్దవటం పోలీసుస్టేషన్‌లో అప్పగించి క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు ఈదురుబాషా, బాలగంగాధర్‌రెడ్డి, సౌజన్య, కడప సీఎస్‌డీటి చంద్ర, సిద్దవటం వీఆర్వో విజిలెన్స్ హెడ్‌కానిస్టేబుల్ జనార్ధన్‌రావు, నాగేశ్వర్‌రావు, క్రిష్ణానాయక్ పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో ఎంపీడీవోల బదిలీలు

- ఉమ్మడి కడప జిల్లాలో 32 మందికి స్థానచలనం
- మూడేళ్లు సర్వీస్ పూర్తైన వారు తప్పని సరి
- 30 నాటికి రిలీవ్

కడప(రూరల్), జనవరి 26: త్వరలో జరగనున్న జమిలి ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాలో 32 మంది ఎంపీడీవోలను బదిలీచేస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ సూర్యకుమారి శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో 50 మంది ఎంపీడీవోలు పనిచేస్తున్నారు. వీరిలో కడప జిల్లాలో మూడేళ్ల సర్వీస్ పూర్తి అయిన వారు 32 మంది ఉండగా.. వీరందరికీ స్థానచలనం కల్పించారు. ఇందులో చిత్తూరు జిల్లాకు 15 మంది ఎంపీడీవోలు, కర్నూలు జిల్లాకు 16 మంది ఎంపీడీవోలు, గుంటూరు జిల్లాకు ఒకరు చొప్పున బదిలీ అయ్యారు. బదిలీ అయిన వారిలో ఎ.జగదీశ్వర్ రెడ్డి, జి.క్రిష్ణమూర్తి, ఎస్.నూర్జహాన్, పి.వీరప్రసాద్, సి.వెంకటేసు, బి.మైథిలి, కె.కుళాయమ్మ, టి.వెంగమునిరెడ్డి, సి. రామక్రిష్ణయ్య, పి. మహబూబ్‌బీ, జి.రవికుమార్‌రెడ్డి, సి. వెంకటరమణయ్య, జె.సుజాతమ్మ, జి.రెడ్డెయ్య, కేవీ శ్రీదర్‌నాయుడులను చిత్తూరు జిల్లాకు బదిలీచేశారు. అలాగే జి.సౌభాగ్యం, ఏవీ రమణారెడ్డి, ఎన్.భాగ్యలక్ష్మి, సీపీ జవహర్‌బాబు, డి.సుబ్రమణ్యశర్మ, పి.జయశ్రీ, ఎ.మల్‌రెడ్డి, ఎస్.విజయరావు, ఎం.దివ్య, ఎన్.రామచంద్ర, డి.మల్లేశ్వరి, ఎస్.శ్రీనివాసరెడ్డి, ఎన్.శివరామిరెడ్డి, జీవీ రఘురామ్, ఎస్.ఫణిరాజకుమారి, ఎస్.సూర్యనారాయణరెడ్డిలు కర్నూలు జిల్లాకు బదిలీ అయ్యారు. అలాగే సి.రాఘవేంద్రనాద్‌ను గుంటూరు జిల్లాకు బదిలీచేశారు. మూడేళ్ల సర్వీసు పూరైయి సొంతజిల్లాలో ఉండరాదు, ఎన్నికల పరమైన అభియోగాలు పెండింగ్‌లో ఉండనివారు, ఎన్నికల పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకొని ఉండనివారు, ఎన్నికల పరమైన క్రిమినల్ కేసులు ఉండనివారిని, రిటైర్‌మెంట్‌కు ఆరు నెలలు పైబడిన వారిని ప్రామాణికంగా పరిగణించి వైఎస్ఆర్ కడప జిల్లాలో మొత్తం 32 మందిని బదిలీ చేశారు. వీరు 2024 జనవరి 30 నాటికి ఉన్న స్థానం నుంచి రిలీవ్ అయ్యి పోస్టింగ్ ఇచ్చిన చోట బాధ్యతలు చేపట్టనున్నారు.

## పల్లెసీమల ప్రగతికి నిరంతరం కృషి



జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న జడ్పీచైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి, సీఈవో సుధాకర్‌రెడ్డి

కడప రూరల్, జనవరి 26 : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పల్లెసీమల ప్రగతికి జిల్లా ప్రజాపరిషత్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని జడ్పీ చైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి, సీఈవో సుధాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో సుధాకర్‌రెడ్డి చైర్మన్‌తో కలిసి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో గ్రామ సర్వరాజ్య సాధనకు అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.27.19 కోట్ల ఆర్థిక సంఘం నిధులతో 22 సీపీడబ్ల్యుఎస్ స్కీంల నిర్వహణ చేపట్టడం జరుగుతోందన్నారు. జిల్లా ప్రజాపరిషత్ సాధారణ నిధుల ద్వారా రూ.114 పనులకు రూ. 2.07 కోట్లను ఖర్చు చేస్తున్నామన్నారు. సీనరేజ్ నిధులు ద్వారా 278 పనులకు రూ. 9.82తో ప్రజలకు అవసరమైన వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. కారుణ్య నియామకం ద్వారా సర్వీసులో ఉండి మరణించిన వారి వారసులకు 54 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. రాజ్యాంగ ఫలాలను అర్హులకు అందించేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి మంచి గుర్తింపును, గౌరవాన్ని పొందాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ పిట్టు బాలయ్య, పలువురు జడ్పీటీసీలు, డిప్యూటీ సీఈవో రమణారెడ్డి, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్.నాగిరెడ్డి, లంకా మల్వేశ్వర్‌రెడ్డి, ఆయా సెక్షన్ల ఏవోలు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## కలెక్టర్ బంగ్లాలో అట్ హోమ్



అట్ హోమ్ కార్యక్రమానికి హాజరైన వారితో మాట్లాడుతున్న కలెక్టర్ విజయరామరాజు

కడప(కలెక్టరేట్), జనవరి 26: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ బంగ్లాలో శుక్రవారం సాయంత్రం ఆహ్లాదకర వాతావరణంలో కన్నుల పండువగా అట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టరేట్ విజయరామరాజుతో పాటు జాయింట్ కలెక్టర్ గణేశ్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్, డీఆర్వో గంగాధరగౌడ్, నాలుగు రెవెన్యూ డివిజన్ల రెవెన్యూ అధికారులు కుటుంబసభ్యులతో కలసి పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందుకున్న శకటాలకు సంబంధించిన అధికారులను కలెక్టర్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు సమన్వయ కృషి ఫలితంగా జిల్లా సుసంపన్నంగా ఉందన్నారు. జిల్లాలో అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా సాగుతున్నందుకు అందరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం ప్రొద్దుటూరు నృత్య తరంగిణి అకాడమీ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. వారికి కలెక్టర్ జ్ఞాపికలను బహూకరించారు.

## తండ్రిని హత్య చేసిన తనయుడు

చాపాడు, జనవరి 26: మండలంలోని అల్లాడుపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న చాపాటి చిన్నవీరయ్య (65) అనే వ్యక్తిని అతని కొడుకు వీరశివ గొడ్డలితో నరికి హత్య చేశాడు. పోలీసుల వివరాల మేరకు.. ఈనెల 25న గురువారం ఇంటిలో చిన్నవీరయ్య నిద్రిస్తుండగా హత్య చేశాడు. వీరశివ మద్యానికి బానిసై.. మద్యం కోసం చిన్న వీరయ్యను డబ్బులు అడుగగా ఇవ్వకపోవడంతో కోపంతో హత్య చేశాడు. చిన్నవీరయ్య మృతదేహానికి ప్రొద్దుటూరులోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం పోస్టుమార్టం నిర్వహించారు. వీరశివను అరెస్టు చేసి శుక్రవారం మైదుకూరు కోర్టులో హాజరుపరచగా.. రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

## అక్రమ మద్యం స్వాధీనం

సికెదిన్నె, జనవరి 26: అక్రమంగా అమ్ముతున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సికెదిన్నె ఎస్ఐ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. చింతకొమ్మదిన్నె ఎన్టీఆర్ కాలనీకి వెళ్లే దారిలో మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని.. అతని వద్ద నుండి 28 మద్యం బాటిళ్లను, మూలవంక గ్రామం వద్ద మహిళ అక్రమ మద్యం అమ్ముతుండగా 30 బాటిళ్లను స్వాధీనం చేసుకుని వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## రాచమల్లుకు టికెట్ ఇస్తే.... వైసీపీ ఓటమి ఖాయం

- రాష్ట్రంలోనే పెద్ద అవినీతి పరుడుగా చెడ్డపేరు వుంది
- పార్టీ నాయకులను, కార్యకర్తలనే ఇబ్బందుల పాలుచేశాడు
- ప్రజా వ్యతిరేకత ఉన్న రాచమల్లుతో పార్టీకి తీరని నష్టం
- రాచమల్లుకు కాకుండా ఎవ్వరికి టికెట్ ఇచ్చినా గెలిపించుకుంటాం
- వైసీపీ అసమ్మతి నేతల ఆత్మీయ సమావేశంలో వెల్లడి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు వ్యతిరేక వర్గం నాయకులు

ప్రొద్దుటూరు,జనవరి 26 : ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డికి రాష్ట్రంలో ఎవ్వరికీ లేని అవినీతి పరుడుగా చెడ్డపేరు వుందని.. ప్రజావ్యతిరేకత వున్న రాచమల్లుతో పార్టీకి తీరని నష్టం అని, అతనికి టికెట్టు ఇస్తే వైసీపీ ప్రొద్దుటూరులో ఓటమి పాలవుతుందని ఆ పార్టీ అసమ్మతి నేతలు సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్‌రెడ్డి, మునీర్, ఇర్ఫాన్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు వెల్లాల భాస్కర్, సీనియర్ నేత పొట్టు లక్ష్మిరెడ్డిలు ఉమ్మడిగా ప్రకటించారు. శుక్రవారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని సర్పంచ్ శివచంద్రారెడ్డి ఆయిల్ మిల్లులో వైసీపీ అసమ్మతి నేతల ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేకత వున్న ఎమ్మెల్యే అభ్యర్థులను వైసీపీ అధినేత ముఖ్యమంత్రి జగన్ మార్చుతున్నాడన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డిపై రాష్ట్రంలోనే పెద్ద అవినీతి పరుడుగా చెడ్డపేరుందన్నారు. నిజాయితీగా పార్టీ కోసం పనిచేసిన నాయకులను కార్యకర్తలను ఎంతో మందిని రాచమల్లు ఇబ్బందులకు గురి చేశాడన్నారు. సొంతపార్టీ కార్యాకర్తలే కాకుండా ప్రజలు కూడా రాచమల్లు బాధితులు అనేక మంది వున్నారన్నారు. అందువల్ల ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చాలని కోరుతున్నామన్నారు. పార్టీ కార్యకర్తల కోసమే ఏమి చేయని రాచమల్లు ప్రజలకు ఏమి చేస్తాడన్నారు. వైసీపీ అభ్యర్థి గెలవాలంటే ప్రజలకు సేవచేసిన వారై వుండాన్నారు. అటువంటి అభ్యర్థిని ప్రొద్దుటూరులో నిలబెడితే పార్టీకి మేలు జరుగుందన్నారు. సీఎం జగన్ సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ, ప్రొద్దుటూరు మండలంతో పాటు రాజుపాలెం అంతటా రాచమల్లు ప్రసాద్‌రెడ్డితో అన్యాయానికి గురైన కార్యకర్తలు, కౌన్సిలర్లు, సర్పంచులు ఉన్నారన్నారు. రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో, పంచాయతీలో ఆఖరికి మార్కెట్‌యార్డులో కూడా తన పెత్తనం సాగించి అందరి అధికారాలను తొక్కి పెడుతున్నాడన్నారు. అతను చేయని అవినీతి లేదని.. రోడ్ల దగ్గరి నుంచి కూరగాయ మార్కెట్ నిర్మాణం వరకు ఎన్నో ఉన్నాయని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రొద్దుటూరులో వైసీపీ అభ్యర్థి రాచమల్లు కాకుండా ఎవ్వరికి టికెట్టు ఇచ్చినా పార్టీ కోసం కష్టపడి అభ్యర్థిని గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. మా నినాదం మా నిర్ణయం ఒక్కటే రాచమల్లు ప్రసాద్‌రెడ్డికి టికెట్టు ఇవ్వద్దు.. పార్టీ టికెట్టు రాచమల్లుకు ఇస్తే అతనికి మేమెవ్వరం సపోర్టు చేయమని మరోసారి స్పష్టం చేస్తున్నామన్నారు.




# ఘనంగా గణతంత్ర వేడుకలు

పోరుమామిళ్ల, జనవరి 26 : మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం పోరుమామిళ్లలో గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని బద్వేలు టీడీపీ ఇన్‌ఛార్జి బొజ్జ రోశన్న గిరినగర్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి, పోరుమామిళ్లలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అలాగే పోరుమామిళ్ల సర్పంచ్ యనమల సుధాకర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఎగురవేసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.అలాగే స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో సీఐ చిరంజీవి, ఎస్ఐ మల్లికార్జునరెడ్డి జాతీయ జెండా ఎగురవేసి కొంత మంది కానిస్టేబుల్, హోంగార్డులకు క్యాష్‌రివార్డులు అందించారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో వర ప్రసాద్‌రావు, మండల ఉపాధ్యక్షుడు సీఎంబాషా జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో రంగసముద్రం సర్పంచ్ చిత్తారవిప్రకాశ్‌రెడ్డి, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు చెన్ను రాజశేఖర్ పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో గంగయ్యజాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిపారు.

**మైదుకూరు..:** పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలల్లో శుక్రవారం రిపబ్లిక్ వేడుకలు ఘనంగా నిర్వహించారు పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జ్ ఖాజామోహిద్దీన్, బార్ అసోసియేషన్ సభ్యులు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే తహసీల్దారు, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు.

**టీడీపీ కార్యాలయంలో..:** పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలను నియోజకవర్గం ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు జరుపుకున్నారు. పుట్టా జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

**బద్వేలు..:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో, స్థానిక రాచపూడి నాగభూషణం కళాశాలలో ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఆర్డీవో వెంకటరమణ జాతీయ జెండాను ఎగురవేశారు. జూనియర్ సివిల్‌కోర్టు వద్ద జూనియర్ సివిల్‌జడ్జి, పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ యుగంధర్ , తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ మధుసూధన్‌రెడ్డి, మండల పరిషత్తు కార్యాలయం వద్ద ఎంపీడీవో, ఆర్టీసీ డిపోలో డీఎం శ్రీనివాసులు, అగ్నిమాపకశాఖ కార్యాలయంలో ఫైర్ అధికారి, అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ, జడ్పీబాలుర ఉన్నత పాఠశాల వద్ద , ఎస్‌బీవీఆర్ డిగ్రీకళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ వెంకటసుబ్బారెడ్డిజెండా ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ రాంప్రసాద్, సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో, వెలుగు కార్యాలయం, పంచాయతీ ఆఫీస్, ఇరిగేషన్‌లో జెండావందనం చేశారు. అలాగే ప్రభుత్వ వసతి గృహాలలో ఆయా వార్డన్లు, మదరసాలో, ఉర్దూ పాఠశాలలో, తదితర కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. గాండ్లవీధి ,పోరుమామిళ్ల మెయిన్ రోడ్డులోని విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులు జెండాను ఎగురవేశారు. ఆర్టీవో కార్యాలయంలో మోటారు వాహనాల తనిఖీ అధికారి శేఖర్‌రావు, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎన్‌జీవో హోం వద్ద ఎన్‌జీవో సంఘం అధ్యక్షుడు అమర్‌నాథరెడ్డి జెండాను ఆవిష్కరించారు. రాచపూడి నాగభూషణం కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కాగా పట్టణంలోని వీరారెడ్డి కళాశాలలో గణతంత్రవేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రితేష్‌రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

**ముద్దనూరు..:** మండలంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వప్రవేటు పాఠశాలలపై అధికారులు త్రివర్ణపతాకం ఎగురవేశారు. ఓబులాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల వద్ద ఎంఈవో నాగేశ్వరనాయక్ జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి, విశ్రాంత అధ్యాపకులు పుల్లారెడ్డి పాల్గొన్నారు.

**కొండాపురం..:** అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కొండాపురం ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ సాంబశివారెడ్డి, సర్కిల్ కార్యాలయంలో సీఐ వేణుగోపాల్ జాతీయపతాకాన్ని ఎగురవేశారు. కాగా అనంతపురానికి చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో మాజీ ఆర్మీ ఉద్యోగి పీర్ల హాజివలి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.


మైదుకూరు టీడీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న పుట్టా సుధాకర్‌యాదవ్, ప్రొద్దుటూరులో లింగారెడ్డి, బద్వేలులో రితీష్‌రెడ్డి

**అట్లూరు..:** తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రవిశంకర్ జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో సుజాతమ్మ, అట్లూరు పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ కేసీ రాజు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా అధికారులు జెండా ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు.

**మైలవరం..:** మండలంలో ప్రభుత్వ పాఠశాలలు,కార్యాలయాలో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జెండా ఎగురవేశారు.

**ఎర్రగుంట్ల..:** గణతంత్ర దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎర్రగుంట్లనగరపంచాయతీలో ఛైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, కమిషనర్ జగన్నాథ్, కౌన్సిలర్స్, అధికారులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో, ఆర్టీపీపీలో జాతీయ జెండాను ఎగురవేశారు.

**బి.కోడూరు..:** బి.కోడూరు మండలంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్‌రావు, తహసీల్దరు కార్యాలయం ఎదుట డీటీ విద్యాసాగర్, పోలీసుస్టేషన్ ఎదుట ఎస్ఐ జయరాములు, సగిలేరు గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ నిరంజన్, కస్తూర్బాలో శ్రీలత, ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండా ఎగురవేసి స్వీట్లు, మిఠాయిలు పంచిపెట్టారు.

**ప్రొద్దుటూరు టౌన్..:** రిపబ్లిక్ డే వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో సంఘం అధ్యక్షుడు బాల వీరారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గాంధీ, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. సీపీఐ ఆధ్వర్యంలో మైదుకూరు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. ఉషోదయ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా ఆప్కాబ్ ఛైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి పాల్గొన్నారు. రమణ మహర్షి హైస్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయుల సహకారంతో ఏర్పాటు చేసిన హెల్పింగ్ హ్యాండ్స్ కార్యక్రమంలో భాగంగా వెల్లాలలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఐదు ఫ్యాన్లు, స్టవ్, దోమతెరలను అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రవిప్రకాశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**చాపాడు..:** రిపబ్లిక్‌డే సందర్భంగా ఎంపీపీ లక్షుమయ్య, తహసీల్దారు యామిని, ఎంపీడీవో శ్రీధర్‌నాయుడు, ఎస్ఐ కొండారెడ్డి, లైబ్రేరియన్ శివశంకర్‌రెడ్డి, అధికారులు, హెడ్మాస్టర్లు, గ్రామ కార్యదర్శులు, పాఠశాల్లో, గ్రామ సచివాలయాల్లో జెండాలను ఎగురవేశారు. సీబీఐటీ కాలేజీ, ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కూడా ఛైర్మన్ జయచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసులరెడ్డి, రవీంద్రకుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు.

**జమ్మలమడుగు..:** జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయ ఆవరణంలో జాతీయ జెండా రెపరెపలాడింది. ముందుగా ఆర్డీవో శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేశారు. జమ్మలమడుగు నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ వెంకటరామిరెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ఎంపీడీవో కార్యాలయం, ఆర్టీసీ డిపో గ్యారేజీ, పంచాయతీ రాజ్ కార్యాలయం, ఐసీడీఎస్ కార్యాలయం, మండల మహిళా సమాఖ్య కార్యాలయం, ప్రభుత్వ ఆస్పత్రి, జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఆవరణ జాతీయ జెండాను ఎగురవేశారు. కాగా టీడీపీ కార్యాలయంలో భూపేశ్‌రెడ్డి జెండా ఎగురవేశారు.


ప్రొద్దుటూరు టీడీపీ కార్యాలయంలో త్రివర్ణ పతాకం ఎగురవేస్తున్న మౌనికారెడ్డి

**కాశినాయన..:** ప్రభుత్వప్రైవేట్ కార్యాలయాలు,పాఠశాలలపై మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దారు కార్యాలయంపై తహసీల్దారు రామచంద్రుడు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అమర్‌నాథరెడ్డి,ఎంపీడీవో కార్యాలయంవద్ద ఎంపీపీ ఎస్.పోలమ్మ, ఎస్సీ బాలుర వసతిగృహంవద్ద వార్డన్ బాలరాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

**ఖాజీపేట..:** తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఉదయభారతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన స్వీకారం చేశారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో, బ్యాంకుల్లో, పాఠశాలల్లో, అంగన్వాడీ సెంటర్లలో, ప్రభుత్వ కార్యాలయాల్లో పతాకాలను ఆవిష్కరించారు.

**గోవవరం..:** మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.తహసీల్దారు కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ దామోదర్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

**బ్రహ్మంగారిమఠం..:** మండలంలో పోలీసుస్టేషన్ కార్యాలయంలో ఎస్ఐ విద్యాసాగర్, ఎంపీడీవో కార్యాలయంలో ఏవో మల్లికార్జునరావు, వెలుగు కార్యాలయంలో ఏపీయం జి.ప్రకాశరావు, ఏపీవో హరిక్రిష్ణ, అన్ని శాఖల ప్రభుత్వ హాస్టళ్ల పాఠశాలల్లో ఘనంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

**ప్రొద్దుటూరు..:** ప్రొద్దుటూరులో గణతంత్రవేడుకలు ఘనంగా జరిగాయి. టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూరోడ్డులోని టీడీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రాజుపాలెం..:** గణతంత్ర వేడుకలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లోఘనంగా జరిపారు. ఎంపీడీవో సభా భవనంలో ఎంపీడీవో వెంకటరెడ్డి , తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఇంద్రాణి, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ తులసి నాగ ప్రసాద్ జాతీయ జెండా ఎగరవేశారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ సచివాలయాల్లో ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్‌లు జెండా ఎగురవేశారు.




# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

పోరుమామిళ్ల, జనవరి 26 : టీడీపీని ఆదరించి ఈ సారి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బద్వేలు టీడీపీ ఇన్‌ఛార్జ్ బొజ్జ రోశన్న అన్నారు. శుక్రవారం పోరుమామిళ్లలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 13వ వార్డుతో పాటు మరికొన్ని వీధుల్లో టీడీపీ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామసుబ్బారావు, సీతా వెంకటసుబ్బయ్య, ఇమాంహుసేన్, ప్రొఫెసరు బాషా, అన్వర్, షరీఫ్, కరీముల్లా, సత్యరాజ్, అతికారి రాజా, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కలసపాడు..:** మండలంలోని శంకవరం, తెల్లపాడు గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీని బద్వేలు నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జ రోశన్న ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, ఉపాధ్యక్షుడు పట్టాభిరెడ్డి, మాజీ సర్పంచ్ జయమ్మ, చెముడూరు నాగేశ్వర్‌రావు, రోశిరెడ్డి, వెంకటరెడ్డి, బాలవెంకటరెడ్డి, ఎస్సీ సెల్ కార్యదర్శి సత్యం, మాజీ సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి,టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**బద్వేలు రూరల్..:** రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు మాచుపల్లె లక్ష్మీదేవి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శౌరమ్మ, తెలుగు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎర్రగుంట్ల..:** టీడీపీని మహిళలు ఆదరించాలని జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి తల్లి చదిపిరాళ్ల సరస్వతి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎర్రగుంట్ల మండలంలోని బిస్మిల్లాబాద్‌లో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల బాధ్యులు మోహన్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, అనిల్ కుమార్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, రామలింగేశ్వరరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వెంకటాపురం బ్రహ్మానందరెడ్డి, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

**అట్లూరు..:** మండలంలోని మాదాపూర్, రాచపల్లె, కోనరాజుపల్లె గ్రామాల్లో కడప పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షురాలు పాలకొండ సుధా ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుగ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.టీడీపీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పి.మల్లికార్జునరెడ్డి, నాయకులు రామచంద్రారెడ్డి, మండల పరిశీలకులు శివయ్యస్వామి, రామిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, జయక్రిష్ణారెడ్డి, మద్దిక పుల్లారెడ్డి, చెంచురెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, గంగాగిరి, రాజు, అల్లం వెంకటసుబ్బయ్య, గురుప్రసాద్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రొద్దుటూరు ఈశ్వరరెడ్డి నగర్ ప్రచారంలో పాల్గొన్న వరదరాజులరెడ్డి


పోరుమామిళ్లలో పథకాలను వివరిస్తున్న బొజ్జ రోశన్న

**బి.కోడూరు..:** మండల పరిధిలోని రాజుపాలెం గ్రామంలో శుక్రవారం బాబు షూరిటీ భవిష్యతు_గ్యారంటీ కార్యక్రమం మండల టీడీపీ అధ్యక్షుడు రామచంద్రరెడ్డి, రైతు విభాగ అధ్యక్షుడు ఓ.రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. టీడీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, నరసింహారెడ్డి, బాలిరెడ్డి, దుగ్గిరెడ్డి, రాఘవరెడ్డి, బాలయ్యపాల్గొన్నారు.

**పోరుమామిళ్ల..:** టీడీ పీ ఎన్నికల మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ బద్వేలు టీడీపీ ఇన్‌ఛార్జ్ బొజ్జ రోశన్న సతీమణి అరుణ రాజీ ప్రచారం చేశారు. శుక్రవారం రంగసముద్రం పంచాయతీ పరిధిలోని 9వవార్డు 78, 79 పోలింగ్‌బూత్ ఏరియాలో ఆమె ప్రచారం నిర్వహించారు. హబీబున్నీసా, తిరుమలశెట్టి సుబ్బారావు, బండి ఓబులేసు, సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రొద్దుటూరు..:** రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరమని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సోములవారి పల్లె పంచాయతీ ఈశ్వరరెడ్డి నగర్‌లో బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. నంద్యాల కొండారెడ్డి , ఘంటశాలవెంకటేశ్వర్లు , నాగమునిరెడ్డి ,వంగలనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సాంబశివుడు, షామీర్‌బాషా ,కాంత ప్రసాద్,సిరాజ్, తులశమ్మ, రాధాదేవి అంజనేయులు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా నిహాల్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

ముద్దనూరు జనవరి26:మండల పరిధి ఓబులాపురం గ్రామంలో శుక్రవారం ఆ గ్రా మానికి చెందిన విశ్రాంత తెలుగు అధ్యాపకుడు బూచుపల్లి పుల్లారెడ్డి మనవడు నిహాల్‌రెడ్డి ద్వితీయ జన్మదినం జనవరి27 వతేదీ కాగా ముందస్తు పుట్టిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో నాగేశ్వరనాయక్ ఆధ్వర్యంలో బర్త్‌డే కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుక జరుపుకున్నారు.అందులో భాగంగా విద్యార్థులకు మిఠాయిలు, పెన్నులు, నోట్‌బుక్స్ కలర్ పెన్సిళ్లు అందించారు.అలాగే కోడిగాండ్లపల్లెలోని మానసిక వికలాంగుల ఆశ్రమం(ఏసుకరుణాలయం)లో లీలావతి సమక్షంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి, బియ్యం, నిత్యావసరాలు అందించారు. తల్లిదండ్రులు ప్రముఖ ఆర్థో డాక్టర్ బూచుపల్లి భరత్‌రెడ్డి, గైనకాలజిస్టు డాక్టర్ ఉషారెడ్డి , అబ్బ పుల్లారెడ్డి, నానమ్మ సరస్వతి పాఠశాలలో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి, శ్రీను, శ్రీధర్,షేక్షావలి, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న దృశ్యం

**టెంపో బోల్తా**

ఖాజీపేట, జనవరి 26: పత్తూరు బైపాస్ వద్ద టెంపో వాహనం అదుపు తప్పడంతో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. హైదరాబాదు నుంచి తిరుమలకు వెళుతున్న టెంపో వాహనం పత్తూరు సమీపంలోకి రాగానే అదుపు తప్పి బోల్తాపడటంతో డ్రైవర్ అభిషేక్‌కు కాలు విరుగగా మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని కడప రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.










## టీడీపీతోనే బీసీలకు న్యాయం

ప్రొద్దుటూరు ,జనవరి 26 : టీడీపీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల బాబు యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నరసింహాపురంలో జయహో బీసీ సమావేశం టీడీపీ మండల కన్వీనర్ బాబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా బీసీ నేతలు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే బీసీలకు రక్షణ చట్టంతో పాటు బీసీ సబ్‌ప్లాన్ అమలు చేస్తారన్నారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ నాయకులు తాటి శ్రీను,సుంకర వేణు. కొండపల్లి ఉమాకాంత్, నాగసుబ్బరాయుడు, ఆవుల దస్తగిరి , మధుసూధన్, శివనరసింహ యాదవ్ గంగాధర్ మల్లేష్ పాల్గొన్నారు.


జయహోబీసీ సమావేశంలో మాట్లాడుతున్న బీసీ నేతలు

## 50 కుటుంబాలు టీడీపీలో చేరిక


పార్టీలోకి చేర్చుకుంటున్న భూపేశ్‌రెడ్డి

జమ్మలమడుగు, జనవరి 26: జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు రాజీవ్ నగర్‌శ్రీ కాలనీని శుక్రవారం టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి సందర్శించారు. సుమారు 50 కుటుంబాలకుపైగా పార్టీలో చేరారు. వారిని భూపేశ్‌రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో షేక్ జాఫర్, పల్లా సుబ్బయ్య, హుస్సేన్, బుజ్జియాదవ్, సాదక్, కాశీం, గాజుల బాష, మహబూబ్‌షరీఫ్, మాబూహుస్సేన్, సుబ్బు, మహబూబ్ బాష, ముబారక్, కుందా వెంకటేష్, శేఖర్, బాబా ఫకృద్దీన్, జ్వాలా, మేస్త్రీ బుజ్జి, టైలర్ జాఫర్, కలాం, ఆచారి, రహమతుల్లా, రఫి, అబ్దుల్, దాదాపీర్, నరసింహ, పద్మశేఖర్, రేష్మా, లక్ష్మీదేవి, భాగ్యమ్మ, రిజ్వానా, ఇమామ్, సుజాత, ఫాతిమాబీ, తదితరులు పార్టీలో చేరినట్లు తెలిపారు.

